
పాలకుర్తి
# వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు




సంపుటి : 01 | సంచిక : 220 | వరంగల్ | ఆదివారం, 24 మే 2026 | పేజీలు : 02

# యాదగిరిగుట్టలో సీఎం

- వేద పాఠశాలకు భూమిపూజ
- రూ.99.55 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం



**పాలకుర్తి వాణి, యాదాద్రి భువనగిరి :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలో తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి శనివారం అత్యంత వైభవంగా భూమిపూజ మహోత్సవం నిర్వహించారు. శంకర విజయేంద్ర సరస్వతి స్వామి దివ్య సమక్షంలో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ఎ. రేవంత్ రెడ్డి పాల్గొని భూమిపూజ నిర్వహించారు. యాదగిరిగుట్ట టెంపుల్ సిటీని తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ సందర్భంగా రూ.99.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపనలు చేశారు. తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయాన్ని రూ.43.80 కోట్ల అంచనా వ్యయంతో 15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్నారు. సంప్రదాయ ఆశ్రమ గురుకుల పద్ధతిలో 300 మంది విద్యార్థులకు వసతితో కూడిన వేద విద్య అందించేందుకు ఈ పాఠశాల రూపొందించబడుతోంది. ఇందులో హోమాలు, యాగాలు నిర్వహించేందుకు ప్రత్యేక శాలలు, గోశాల కూడా ఏర్పాటు చేయనున్నారు. ఇదే సమయంలో భక్తుల సౌకర్యార్థం పలు కీలక నిర్మాణాలకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదనం నిర్మాణం, కొండపై స్వామివారి నిత్య కల్యాణాల నిర్వహణ కోసం రూ.9.87 కోట్లతో భారీ కల్యాణ మండపం, వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గానికి రూ.1.41 కోట్లతో రక్షణ పైకప్పు (కానోపీ), రథశాల వైపు మాడవీధులకు అనుసంధానంగా రూ.1.35 కోట్లతో కొత్త మెట్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో గుత్తా సుఖేందర్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





WANTED
విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



# కంటి పరీక్షలు చేయించుకోవాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

జనగామ, పాలకుర్తి వాణి: ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లో ప్రేరణ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో డా. అగర్వాల్ వైద్య నిపుణుల చే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరై వైద్య సేవల నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం ద్వారా పెద్ద సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ప్రేరణ సర్వీస్ సొసైటీ సంస్థ చైర్మన్ చింతల సాయిబాబా, వైద్యులు శ్రీకాంత్, కరుణాకర్, డీజీఓ ప్రీతి, మేనేజర్ దయాకర్, నిర్వాహకులు మల్యాల సురేష్, చింతల గణేష్, వైద్య సిబ్బంది, సేవా సంస్థ ప్రతినిధులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.








## ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కావాలి

**హనుమకొండ, పాలకుర్తి వాణి:** ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకత్వం కాకుండా, ఎప్పుడూ ప్రజల మధ్య ఉండే నాయకత్వం కావాలని లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన హనుమకొండలో విలేకరులతో మాట్లాడారు. గ్రామ సభలు, రైతు చర్చలు, బాధిత కుటుంబాల ఆర్థిక సహాయం పరామర్శలతో పాటు ఏ కార్యక్రమమైనా నాయకులు స్వయంగా హాజరవుతూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నారన్నారు. నేటి సమాజానికి అలాంటి నేతలు అవసరమని తెలిపారు.






# టీఆర్ఎస్ బలోపేతం కృషి

**పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి ఎడెల్లి సన్నీ**

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** టిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి గా జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలం రామవరం గ్రామం చెందిన ఎడెల్లి సన్నీను నియమించినట్టు పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. సందర్భంగా సన్నీ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో బలోపేతం చేస్తానని అన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీని గెలుపు కొరకు కృషి చేస్తామని, పార్టీ జెండా ఎగురవేటకాయమని తెలిపారు. తనమీద ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని గ్రామస్థాయి వరకి తీసుకెళ్తానని ప్రతి ఒక్క గ్రామంలో జెండా ఎగిరేసి రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీని బలపితం చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాట చేస్తామని, అన్ని వర్గాల సంక్షేమమే టిఆర్ఎస్ పార్టీ లక్ష్యం అని అన్నారు.తనకు అవకాశం కల్పించిన పార్టీ అధినేత కవితకు ధన్యవాదాలు తెలిపారు.



# పదోన్నతులతో బాధ్యతలు పెరుగుతాయి

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**హనుమకొండ, పాలకుర్తి వాణి :** పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సిటీ ఆర్మ్డ్ రిజర్వు విభాగంలో హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన బి. రాజేందర్ ప్రసాద్, కే రమణ చారి శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. సీపీ మాట్లాడుతూ.. అధికారులు అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. అనంతరం పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లకు సీపీ చేతుల మీదుగా పదోన్నతి చిహ్నాన్ని యూనిఫారంపై అలంకరించారు.




# స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ గా రాధాబాయ్

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ గా ఆర్వీ రాధా బాయ్ శనివారం ఉదయం విధుల్లో చేరారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను ఆర్డివో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించారు.

## సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో

# రేవంత్ సర్కార్ విఫలం

**టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత**

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ విఫలమైందని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. సెంట్రింగ్ కార్మికులకు తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. శనివారం ఇందిరాపార్క్ వద్ద జరుగుతున్న గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ గుత్తేదారుల అసోసియేషన్ మహాధర్నాకు కవిత మద్దతు ప్రకటించారు. ఈ ధర్నాకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జనసేన రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్ మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు.సమస్యలు పరిష్కరించకపోతే ధర్నా చేస్తామని అన్నారు. రెండు రోజుల్లో సెంట్రింగ్ కార్మికుల నాయకులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించాలని కవిత డిమాండ్ చేశారు. వారి సమస్యలు పరిష్కరించకపోతే రెండు రోజుల తర్వాత తానే స్వయంగా ధర్నాలో కూర్చుంటానని స్పష్టం చేశారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



# చెన్నూర్‌లో వడ దెబ్బతో వ్యక్తి మృతి

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం చెన్నూర్ గ్రామానికి చెందిన జోగు మహేష్ (40) వడదెబ్బతో మృతి చెందారు. బ్రతుకు దెరువు నిమిత్తం హైదరాబాద్ లో కూలి పని చేసుకుంటున్న క్రమంలో శనివారం పనిచేసుకుంటూ వడదెబ్బతో కుప్పకూలి పోయి అక్కడికక్కడే ఆకస్మికంగా మృతి చెందాడు. మృతుడు మహేష్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకుని అండగా నిలవాలని బాధితు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు వేడుకుంటున్నారు.






Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341